

ఉట్నూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, నాయకులు



ఎదులాపురం : జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



తాంసి(తలమడుగు) : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాంసి : మాట్లాడుతున్న మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాష్

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాలు పార్టీవే
- ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలి
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో జోరుగా ప్రచారం

బోథ్, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బోథ్ మండలం పొచ్చెర గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రైతుబంధు, రైత బీమా, కల్యాణలక్ష్మి, 24 గంటల కరెంటు ఎన్నో పథకాలును అందించిన కేసీఆర్ రుణాన్ని కారు గుర్తుకు ఓటేసి తీర్చుకుంటామని ప్రజలు ముక్తకంఠంతో నినాదిస్తున్నారన్నారు. ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు బీఆర్ఎస్సే కైవసం చేసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్రం సక్కను ఆదిలాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. అలాగే కన్గుట్టలో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కన్గుట్ట వీడీసీ అధ్యక్షుడు రవి, అశోక్, వీడీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ రమేశ్, భీమా గంగమల్లు, పట్టణాధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, మాజీ సర్పంచ్‌లు చందు, బాబుసింగ్, నాయకులు రూప్‌చంద్, రవీందర్ పాల్గొన్నారు.



బోథ్ : పొచ్చెరలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఉట్నూర్‌లో..

ఉట్నూర్, మే 5 : ఉట్నూర్ మండల కేంద్రంలోని పలు కాలనీల్లో బీఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, మాజీ ఎంపీటీసీ సలీం నాయకులతో కలిపి ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్ర సక్కును గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, దినేష్, ఖదీర్, ఆసిఫ్, జాబర్, రాజన్న, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మే 5 : మండలంలోని లక్కారం, గంగన్నపేట్ గ్రామాల్లో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి, ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రామగిరి వాసు, సౌకత్‌అలీ, కొలిపాక సుమన్, దావుల రమేశ్, జాబర్, మోసిన్, జావీద్, శ్రీకాంత్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ పట్టణంలో..

ఎదులాపురం,మే 5 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రలోని వార్డ్ నంబర్ 10, 11లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అలాల్ అజయ్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భరత్ కుమార్, నాయకులు రాము, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూపరాణి, ప్రధాన కార్యదర్శి మమత, సురేఖ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి, పల్లి(కే) గ్రామాల్లో ..

తాంసి(తలమడుగు), మే 5 : తలమడుగు మండలం చర్లపల్లి, పల్లి(కే) గ్రామాల్లో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాల ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగి రాంకిషన్, రమాకాంత్, మగ్గిడి ప్రకాశ్, రమేశ్, మహేష్, పొచ్చన్న, అజయ్, చందు పాల్గొన్నారు.

## తాంసిలో..

తాంసి, మే 5 : తాంసి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, బీఆర్ఎస్ నాయకులు అండె అశోక్, వెంకట రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటరమణ, నాగరెడ్డి, నారాయణ, మహేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేల్సరిరాంపూర్‌లో..

భీంపూర్, మే 5 : భీంపూర్ మండలంలోని బేల్సరిరాంపూర్‌లో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు ఖాయమే అయినా అందరూ భారీ మెజారిటీ ఇచ్చి ప్రతిపక్షాలకు గుణపాఠం నేర్పాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు కుడిమెత సంతోష్, మార్సెట్టి అనిల్, జీ నరేందర్, జజ్జెరి జీవన్, షేక్ అఫ్రోజ్, గొల్లి లస్మన్న, రహూఫ్, రాకేశ్ తదితరులున్నారు.

## నార్నూర్‌లో..

నార్నూర్, మే 5 : నార్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో నార్నూర్ సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్, మాజీ సర్పంచ్‌లు రాథోడ్ విష్ణు, రాథోడ్ గోవింద్‌నాయక్, చౌహాన్ మహేందర్, మహిళా నాయకురాలు రాథోడ్ దేవుకబాయి తదితరులు పాల్గొన్నారు.



పెంబి : ప్రచారం చేస్తున్న నాయకులు

## గోసంపల్లిలో..

ఖానాపూర్ రూరల్, మే 5: గోసంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కొప్పుల రాజేశ్వర్, ధర్మ రాజు, నవీన్, జగడం గాంధీ, మారుతి, రాజు, అంజన్న, నరేందర్, రమేశ్, హరీశ్ పాల్గొన్నారు.

## పెంబి మండలంలో..

పెంబి, మే 5 : మండలంలోని అంకెనా, రాయదారి, పోచంపల్లి, కర్ణంలొద్ది గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోవింద్, సురేశ్, గాండ్ల శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్ రూరల్ : ప్రచారం చేస్తున్న నాయకులు



భీంపూర్ : బేల్సరిరాంపూర్‌లో..



నార్నూర్ : ఎంపల్లిలో..



ఖానాపూర్ రూరల్ : గోసంపల్లిలో..

## నేడు బూత్ లెవల్ సమావేశం

నిర్మల్ అర్బన్, మే 5 : నిర్మల్‌లోని దివ్యనగర్ కాలనీ దివ్య గార్డెన్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ బూత్ లెవల్ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము తెలిపారు. ఈ సమావేశానికి మాజీమంత్రి జోగు రామన్న, జడ్పీచైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ దండె విఠల్, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బూత్ లెవల్ కార్యకర్తలు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## 40 మందిపై 4 కేసులు..

తాంసి, మే 5 : ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్రాంతినగర్‌కు చెందిన 40 మందిపై 4 కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. క్రాంతినగర్‌లో రోడ్డు పక్కన అనుమతి లేకుండా ఓ వర్గం తమ మతానికి చెందిన జెండా గద్దె నిర్మించింది. కాగా, తమ అనుమతి లేదని మున్సిపల్ అధికారులు తొలగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఆ వర్గం వారు అక్కడికి చేరుకొని మత విద్వేశాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారు. దీంతో ఇంకో వర్గం వారు కలుగజేసుకోవడంతో వాగ్వాదం జరిగింది. కాగా, ఈ రెండు వర్గాల్లోని 40 మందిపై 4 కేసులు నమోదుచేసినట్లు డీఎస్పీ తెలిపారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నదన్నారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతులు లేవని, ప్రజలు గుమిగూడే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

## జొన్నల కొనుగోళ్ల పరిమితి 12 క్వింటాళ్లకు పెంపు

భైంసా, మే 5 : ముథోల్ నియోజకవర్గంలో ప్రభుత్వం జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ఎకరానికి 8.85 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయగా, జొన్న రైతులు పరిమితిని 12 క్వింటాళ్లకు పెంచాలని విన్నవించడంతో సమస్యను ఎమ్మెల్యే పవార్ రామరావుపటేల్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఫోన్ చేసి సమస్యను విన్నవించగా వెంటనే స్పందించి ఆయన పరిమితిని 12 క్వింటాళ్లకు పెంచడంతో ఇక్కడి ప్రాంత రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రామారావుపాటిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మార్క్‌ఫెడ్ జొన్నకు రూ.3180 క్వింటాల్‌కు మద్దతు ధర ఇస్తున్నారు. ఎమ్మెల్యే ముందు చూపుతోనే నియోజకవర్గంలో జొన్నల కొనుగోలు కేంద్రాలను అధికారులచే ప్రారంభింపజేయించారు.

## మీరాతాయి అంబేద్కర్ జన్మదిన వేడుకలు

భైంసా, మే 5 : భైంసాలోని ఏపీ నగర్, రాహుల్‌నగర్ మైత్రేయ బుద్ధ విహార్‌లో ఆదివారం ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కోడలు మహా ఉపాసిక మీరాతాయి అంబేద్కర్ 89వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఎస్ఐ భైంసా అధ్యక్షుడు ప్రసంజిత్ హేమ్లే, రాహుల్ జోందలే, ఏక్‌నాథ్ బిరదే, దమ్మనంద్ దేవ్కే, అక్షయ్‌గా యక్వాడ్, సోమాజీ జాదవ్, సాగర్‌బాయి జంగ్మే, రేఖ సల్వే, గణేశ్ హేమ్లే, బౌద్ధ ఉపాసిక, ఉపాసకులు, మాజీ శ్రామినర్, బౌద్ధచార్యులు, కేంద్రియ శిక్షకులు, బౌద్ధ దమ్మ అభిమానులు, సమస్త బౌద్ధ, అంబేద్కర్ సంఘ నాయకులున్నారు.

## విద్యుదాఘాతంతో పశువులు మృతి

ఉట్నూర్ రూరల్, మే 5 : మండలంలోని సాలేవాడ(బీ) గ్రామ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తగిలి మెస్రం నాగోరావ్‌కు చెందిన ఆవు, ఎద్దు మృతి చెందాయి. శనివారం సాయంత్రం పశువులు మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాయి. తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. వాటి విలువ సుమారు రూ.1.20 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

## అడవి పంది హల్‌చల్

గుడిహత్నూర్, మే 5 : గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం ఓ అడవి పంది హల్‌చల్ చేసింది. ముగ్గురిపై దాడి చేసింది. మండల కేంద్రానికి చెందిన యువకుడు వాగ్మారే అభి బైక్‌పై వెళ్తుండగా, ఒక్కసారిగా దాడిచేసింది. అతడిని రిమ్స్‌కు తరలించారు. మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎండవేడి తట్టుకోలేక నీళ్ల కోసం ఊరిలోకి వచ్చి ఉండవచ్చని గ్రామస్తులు అంటున్నారు.

## విద్యార్థి ఆత్మహత్య

భీంపూర్, మే 5 : భీంపూర్‌కు చెందిన రాథోడ్ దిలీప్ ఒక్కగానొక్క కొడుకు నేహాల్ (20) ఆదివారం ఆత్మహత్య చేసు కున్నాడు. ఇచ్చోడ ప్రభుత్వ కళాశాలలో నేహాల్ డిగ్రీ ఫస్టియర్ చదువుతున్నాడు. ఆదివారం భీంపూర్‌లో కలెక్టర్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. తలిదండ్రులు వేరే గ్రామానికి పెండ్లి కోసం వెళ్లారు. ఇంట్లో ఉరేసుకున్నాడు. భీంపూర్ ఎస్‌హెచ్‌వో ప్రదీప్‌కుమార్ కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదు

తాంసి, మే 5 : బీజేపీ నాయకులకు ఓట్లడిగే అర్హత లేదని ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో, అలాగే అలాగే తలమడుగు మండలంలో ఆదివారం జడ్పీటీసీ సంజీవ్ రెడ్డి, నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, కారం దేదాస్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఎదులాపురం, మే 5 : ఆదివారం జిల్లా కేంద్రంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం.. జీఎస్టీ, నోట్ల రద్దు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను ఆకాశాన్నంటేలా చేసి సామాన్యుడి నడ్డి విరుస్తున్నదని మండిపడ్డారు. లింగన్న, దేరవనాని, కొరటి ప్రభాకర్, నాగరాజు, కుంరేయ్ విష్ణు, రంజిత్, బబ్లు, నాగన్న, వెంకటేశ్, చంటి ఆడేల్లు, ప్రశాంత్, శ్రీకాంత్, అనిల్, హక్కి, రామారావు తదితరులు ఉన్నారు.

## పుస్తకావిష్కరణ

బోథ్, మే 5 : ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కథా రచయిత బీ మురళీధర్ రాసిన 'బొంతల సీమ బతుకు చిత్రాలు' పుస్తకం ఆదివారం ఆవిష్కరించారు. సోనాలలోని కోదండ రామాలయం ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం విశ్రాంత సంచాలకుడు, రచయిత, అనువాదకుడు సుమనస్పతి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆకాశవాణి కార్యక్రమాధికారి రామేశ్వర్, రచయితలు వసంతరావ్ దేశ్ పాండే, సామల రాజవర్ధన్, మధుసూదన్ రావ్, మన్నె ఏలియా, చిందం ఆశన్న, రమేశ్ బాబు, ఆలయ కమిటీ అధ్యక్షుడు జీవీ రమణ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు

ఉట్నూర్ రూరల్, మే 5 : ఎన్నికల సందర్భంగా అధికారులు వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. మండలంలోని కొత్తగూడ చెక్‌పోస్టు వద్ద ఆదివారం జడ్పీటీసీ చారులత రాథోడ్ వాహనాల తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, పార్టీ నాయకులు అబీద్, రమేశ్, అధికారులు పాల్గొన్నారు.

## పేదల కష్టాల్లో వెన్నంటే ఉంటా



ఆలయంలో పూజలు చేస్తున్న మోహన్‌రావు పటేల్

కుంటాల, మే 5 : పేద ప్రజల కష్టసుఖాల్లో వారి వెన్నంటే ఉంటూ ముథోల్ నియోజకవర్గంలో తన ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. ఆదివారం సూర్యాపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరాలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భైంసా మున్సిపల్ కౌన్సిలర్లు గాలి రవి, అల్లం దిలీప్, నాయకులు సుభాష్ పటేల్, కమలేశ్, సొదరి లక్ష్మణ్ పటేల్, రాజన్న, సోమ సత్తయ్య పాల్గొన్నారు.

## బెల్‌తరోడలో ఉచిత వైద్య శిబిరం

తానూర్, మే 5 : బెల్‌తరోడ గ్రామంలో ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు నరేశ్ బందెల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ గోప సాయినాథ్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ వీడీసీ అధ్యక్షుడు మ్యాకల గంగాధర్, మ్యాకల రాజేశ్వర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బాబయ్య, భోసి మాజీ సర్పంచ్ శివకుమార్, దేవీదాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్ధపు హామీలే

తాంసి, మే 5 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అబద్ధపు హామీలేనని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం న్విహించారు. నాయకులు పులి నారాయణ, అరుణ్‌కుమార్, కార్యకర్తలున్నారు.

**బాసరలో..**

బాసర, మే 5 : మండలంలోని అంబకంటి, మెదన్‌పూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు నర్స య్యా, సూర్యవంశీ సాయి, వెంకన్న, ముత్తేశ్, వెంగళ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్ల్‌మార్క్స్ జయంతి

ఎదులాపురం, మే 5 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కార్ల్‌మార్క్స్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, నాయకులు పోచన్న, డీ నగేశ్, ఊశన్న, అగ్గిమల్ల స్వామి, ఆత్మారాం, దశాంత్, వినీత్ తదితరులు ఉన్నారు.

**నిర్మల్‌లో..**

నిర్మల్ టౌన్, మే 5 : నిర్మల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కార్ల్‌మార్క్స్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం నూతన్ కుమార్, సభ్యులు తొడసం శంభు, తిరుపతి, నర్సయ్య, నామత్‌కర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి

ఎదులాపురం, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు వేయాలని కూచిపూడి శిక్షకురాలు అవంతిక సూచించారు. గోపాలకృష్ణమఠంలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో ఆదివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

# వందశాతం పోలింగ్ అందరి బాధ్యత

- ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

భీంపూర్, మే 5 : ప్రజాస్వామ్యంలో ఓటు అమూల్యమైనదని, పెంచిన సమయాన్ని వినియోగించుకొని వందశాతం పోలింగ్ నమోదును అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా సూచించారు. భీంపూర్‌లో ఆదివారం ఓటరు చైతన్య ర్యాలీ తీశారు. కలెక్టర్ ఎడ్లబండి నడిపారు. ముదుగా కలెక్టర్, అధికారులకు మహిళలను మంగళహారతులతో స్వాగతం పలికారు. కొలాం గిరిజన సంప్రదాయ డప్పువాయిద్యాలతో గ్రామంలో తిరిగారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్వీప్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని సూచించారు. బీఎల్‌వోలు విధిగా అందరికీ స్లిప్‌లు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, గిరిజన యువత నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజనశాఖాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సత్యనారాయణ, డీటీ హరీశ్, ఆర్ఐలు అశోక్, శారద తదితరులు పాల్గొన్నారు.



భీంపూర్‌లో ఎడ్లబండి నడుపుతున్న కలెక్టర్ రాజర్షి షా

### 13 రకాల ఐడీ కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకెళ్లండి..

ఎదులాపురం, మే 5 : ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు తమతో 13 రకాల కార్డుల్లో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లాలని రిటర్నింగ్ అధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్, ఆధార్, ఎంఎన్ఆర్ఈజీఏ జాబ్‌కార్డు, ఫొటోతో ఉన్న పోస్టాఫీస్ పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్, ఫొటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు ఉండాలని పేర్కొన్నారు.

## రాహుల్, రేవంత్ ప్రచారం

నిర్మల్, మే 5(నమస్తే తెలంగాణ) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జనజాతర సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కసీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మధ్యాహ్నం 12.50 నిమిషాలకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి సభా ప్రాంగణానికి చేరుకున్న రాహుల్‌గాంధీ పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బీజేపీ సర్కారు కుట్ర పన్నుతున్నది. ఇప్పటికే అనేక సభల్లో ఈ విషయాన్ని అమిత్ షా బహిరంగానే ప్రకటించారన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తే భారత పౌరులకు కల్పించబడ్డ హక్కులు, రిజర్వేషన్లు పూర్తిగా తొలగింపబడుతాయని పేర్కొన్నారు. పెద్దలకు కొమ్ము కాసే విధంగా మోదీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌తో కలిసి భారత రాజ్యాంగం కల్పించబడ్డ హక్కులను కాలరాసేందుకు కుట్ర పన్నుతున్నదని మండిపడ్డారు.



జన జాతర సభా వేదికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ అభ్యర్థి సుగుణ

## నిర్మల్ బాక్సర్‌కు వెండి పతకం

నిర్మల్ అర్బన్, మే 5 : హైదరాబాద్‌లోని లాలాగూడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో నిర్మల్‌కు చెందిన బాక్సర్ కొండూరు రిషిక 63-65 కేజీల విభాగంలో వెండి పతకాన్ని కైవసం చేసుకుందని జిల్లా బాక్సింగ్ సెక్రటరీ చందుల స్వామి తెలిపారు. రిషికకు ఉమ్మడి జిల్లా బాక్సింగ్ సెక్రటరీ శేఖర్, జిల్లా క్రీడల అధికారి నఫేఖాన్ అభినందించారు. సబ్ జూనియర్ పోటీల్లో ఆరుగురు క్రీడాకారులు పాల్గొనగా రెండు వెండి పతకాలు, మూడు రజత పతకాలు సాధించారని తెలిపారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న రిషిక

# హనుమాన్‌దీక్షలో నిపానివాసి ఆత్మహత్య

భీంపూర్, మే 5 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో గొల్లగడ్ అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం ఓ మేకల కాపరి చెట్టు కింద మనిషి అస్థిపంజరం చూసి గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. ఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బందితో వచ్చి పరిశీలించారు. మృతదేహాన్ని కుక్కలు, అడవి జంతువులు పీక్కుతిన్నాయి. అస్థిపంజరం పక్కన దీక్ష మాలలు, పురుగుల మందు డబ్బా పడి ఉన్నది. వీటిని బట్టి ఇది నిపాని గ్రామానికి చెందిన పూదరి భూమన్న(40) అనే వ్యక్తి అని పోలీసులు ప్రాథమికంగా గుర్తించి కుటుంబ సభ్యులకు చెప్పారు. అతను పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించినా అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.



భూమన్న (ఫైల్)

**వారం క్రితం ఇంటి నుంచి వెళ్లి..**

నిపాని గ్రామానికి చెందిన పూదరి భూమన్న కొన్నేళ్లుగా తెల్లకల్లుకు బానిసయ్యాడు. ఇటీవల హనుమాన్ దీక్ష తీసుకున్నాడు. వారం క్రితం ఇంటి నుంచి వెళ్లగా తల్లి అంతటా వెతికినా ప్రయోజనం లేదు. భూమన్న తండ్రి, అక్క కూడా కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. ఇంట్లో తల్లి, ఒక సోదరి ఉంటున్నది. ఎలాంటి ఆస్థిపాస్తులు లేని వీరికి ..తల్లి గంగమ్మకు కేసీఆర్ సర్కారు ఇచ్చిన పింఛన్ మాత్రమే ఆధారం . భూమన్న అడవిలో ఆత్మహత్యకు ఒడిగట్టడం ,కుటుంబ పేదరికం చూసి స్థానికులు చలించిపోయారు.

# సౌకర్యాలేవి..?

సోన్, మే 5 : సోన్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు కరువయ్యాయి. వేసవి ఎండల దృష్ట్యా కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలి. కానీ, ఇక్కడి కొనుగోలు కేంద్రంలో అవేవీ కనిపించడంలేదు. నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ వారం కిత్రం తనిఖీ చేసి, సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులు, అధికారులను ఆదేశించారు. అయినా తీరు మారలేదు. టెట్లు లేకపోవడంతో రైతులు.. వడ్లను ఆరబెట్టి, చెట్ల నీడన సేదతీరుతున్నారు. చల్లటి నీటి కుడ (రంజన్) ఉన్నప్పటికీ నీరు ఉండడం లేదు. దీంతో చాలా ఇబ్బందులుపడుతున్నామని రైతులు వాపోతున్నారు.





ఖాళీగా ఉన్న నీటి కుండ, చెట్టు కింద సేద తీరుతున్న రైతులు

## ప్రశాంతంగా నీట్ పరీక్ష

ఎదులాపురం, మే 5 : ఆదిలాబాద్‌లో నిర్వహించిన నీట్ యూజీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష కొనసాగింది. చావర అకాడమీలో 648, ఆర్యభట్ట ఇంటర్నేషనల్ స్కూల్ 528, ఆర్యభట్ట హైస్కూల్ 657 మంది( మొత్తం 1833కు 1785 మంది) పరీక్షకు హాజరయ్యారు. హాల్‌టికెట్, ఆధార్ కార్డు, బయోమెట్రిక్ విధానంతో హాజరును తీసుకున్నారు.



విద్యార్థి హాల్ టికెట్ పరిశీలిస్తున్న సిబ్బంది